క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



మహబూబాబాద్ అర్బన్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పూసపల్లి ఒకటో వార్డులో ఎంపీ పోరిక బలరాం నాయక్ నిధుల నుంచి రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, గిరిబాబు, నాగన్న, విక్రమ్, వీరన్న, దర్గయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్

తొర్రూరు: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకోని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పట్టణంలోని రోడ్లన్నీ శుక్రవారం ఊడ్చారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, పట్టణ బీజేపీ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రవిబాబు, శేఖర్, రాజ్‌కుమార్, సందీప్, రాజు, రవి, నవీన్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రా రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అనిల్, రాజశేఖర్, అన్నపూర్ణ, అధ్యాపకులు హాతిరామ్, ఖాసీంషా, మసూద్ అహ్మద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



కేసముద్రం: మండలంలోని చంద్రుతండా జీపీకి చెందిన లకావత్ దేవేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు శుక్రవారం సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం, క్వింటా బియ్యాన్ని అందజేశాడు. అదే విధంగా తండాకు చెందిన న్యూ శ్రీసేవాలాల్ యూత్ అసోసియేషన్, వెంకటగిరి, చంద్రుతండా పెద్దలు కలిసి, బాధిత కుటుంబానికి రూ.22,800, క్వింటా బియ్యాన్ని అందజేశారు.

జిల్లాస్థాయి కబడ్డీ ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల ఎంపికలను ఈనెల 21న మానుకోట జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గాడిపెల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి తోట సురేష్ శుక్రవారం తెలిపారు. ఎంపికలో పాల్గొనే బాల బాలికలు 55 కేజీల లోపు బరువు కలిగి, 16 సంవత్సరాల లోపు ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. పూర్తి వివరాలకు 98853 13881 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

వీరన్న సన్నిధిలో పూజలు

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డికి దగ్గర బంధువు, హైదరాబాద్‌లోని గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ సత్యనారాయణ సత్కరించారు. ఆయన వెంట మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కరాచారి, రిటైర్డ్ సీఐ రవీందర్ పాల్గొన్నారు.

బతుకమ్మలతో నిరసన

తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని చెర్లపాలెం రోడ్డుకు నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బతుకమ్మలతో వచ్చి ఆటపాటలతో శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, జమ్ముల శ్రీను, దొనక దర్గయ్య, మమత పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషణ లోపం లేకుండా పౌష్టికాహారం అందించాలని సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. మండలంలోని అయోధ్యపురం అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలోని చిర్రకుంటతండా అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణమాసోత్సవ వేడుకలు నిర్వహించారు అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, రఫియాబేగం, మంజుల, లలిత, పద్మ పాల్గొన్నారు.

నెరవేరిన దశాబ్దాల కల

- ఎట్టకేలకు పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.20కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

గార్ల: పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్అండ్‌బీ నిధులు రూ.20కోట్లు మంజూరు చేసింది. 40ఏళ్లుగా బ్రిడ్జి కోసం ఎదురు చూస్తున్న రాంపురం, మద్దివంచ పంచాయతీల గ్రామాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసింది. బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్య పలుమార్లు రాష్ట్ర మంత్రుల వద్దకు, సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పట్టుబడడంతో ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 40ఏళ్ల నుంచి పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రతీ ఏటా వర్షాకాలంలో 3నెలలపాటు రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజలు, పాఠశాల విద్యార్థులు మండల కేంద్రమైన గార్లకు రాలేక రైల్వే బ్రిడ్జిపై నుంచి బిక్కుబిక్కుమని నడుచుకుంటూ నానా ఇబ్బందులు పడుతుంటారు. రైల్వే బ్రిడ్జిపై నుంచి ప్రజలు నడిసే సమయంలో రైలు వస్తే భయంతో ఎక్కడివారు అక్కడే నిలిచిపోతారు. ఈ పంచాయతీల ప్రజల పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఈ ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



వాగుదాటుతుండగా కొట్టుకుపోతున్న బైక్ (ఫైల్)

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



40ఏళ్లుగా గత పాలకులు పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో రాంపురం, మద్దివంచ పంచాయతీల గ్రామాల ప్రజలు వర్షాకాలంలో 3నెలల పాటు చెక్‌డ్యాం పైనుంచి వరద ప్రవహిస్తుండటంతో మండల కేంద్రమైన గార్లకు రాలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయించారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

– వడ్లమూడి దుర్గాప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్, గార్ల

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బైపాస్‌లో సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిషన్‌భగీరథ నీరు సరఫరా చేయాలని, బురద, గుంతలమయంగా రోడ్లు మారాయని, వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. 15వ వార్డు పరిధిలో శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు, చీపిరి యాకయ్య, మాజీ వార్డు కౌన్సిలర్ భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, ఎస్‌కె రజాక్, నలమాస వెంకన్న, కందుకూరి విశ్వనాథం, కూలాస్ పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న నాయికులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



తొర్రూరు రూరల్: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి

తొర్రూరు రూరల్: ఇళ్లు, పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పంచాయతీ అధికారి పూర్ణచందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని నాంచారీమదూరు, జయంతి కాలనీ పాఠశాలల్లో స్వచ్ఛత-హీ-సేవ కార్యక్రమంలో భాగంగా తడిచెత్త, పొడిచెత్త, ప్లాస్టిక్ వినియోగం, పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతీ ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమాదేవి, సమత పాల్గొన్నారు.

ఇంటిని శుభ్రంగా ఉంచుదాం..

దంతాలపల్లి: ప్రతి ఇంటిని పరిశుభ్రంగా ఉంచాలని హెచ్‌ఎం కొమ్మవరపు కృష్ణయ్య అన్నారు. మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తడి, పొడి చెత్తసేకరణ వల్ల కలిగే ప్రయోజనాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

8వ వేతన సంఘం ఏర్పాటు చేయాలి

డోర్నకల్: కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డోర్నకల్ రైల్వే జంక్షన్ పరిధిలో మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ సెక్రటరీ అంజియాదవ్ మాట్లాడుతూ.. రైల్వే కార్మికులకు కనీస వేతనాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్‌నాయక్, నాయకులు సుందర్, కరణ్‌సింగ్, నాగశేషు, బాలాజి, అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: రైల్వే కార్మికులకు కనీస వేతనాలు కల్పించడంలో కేంద్రం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ ఆవుల యుగంధర్ యాదవ్ అన్నారు. ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని రైల్వే మహబూబాబాద్ ఇంజినీరింగ్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు బాబురావు, భాస్కర్‌రావు, రాజు, మహేష్, లక్ష్మి, వెంకటరత్నం, కనకయ్య, జైల్ సింగ్, అనిల్, మహేష్, రాజు, సంతోష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



డోర్నకల్: ఆందోళన నిర్వహిస్తున్న రైల్వే కార్మికులు

ఐడీ కార్డుల పంపిణీ

నెల్లికుదురు: విద్యార్థులు చదువుకుని ప్రయోజకులు కావాలని డీఈఓ దక్షిణమూర్తి అన్నారు. మండలంలోని ఆలేరు జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు గుమ్మడిపెల్లి మహేష్ స్నేహితుడు రంగారావు సహకారంతో అందించిన ఐడీ కార్డులను శుక్రవారం డీఈఓ అందించారు. ఎంఈఓ రాందాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

కురవి: ప్రతీ ఒక్కరు తమ చుట్టు ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్యాలు బాగుంటాయని సీరోలు తహసీల్దార్ పున్నంచందర్ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా సీరోలు గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, కార్యదర్శి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

డోర్నకల్: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహబూబాబాద్ ఎక్సైజ్, డీటీఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు దాడులు నిర్వహించారు. డోర్నకల్ పరిధిలోని సిగ్నల్‌తండా, అమ్మపాలెం, తొడేళ్లగూడెం, రామకుంటతండా, తెల్లబండతండాలోని గుడంబా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు 900లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 14లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకుని తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ నీరజారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ జి.నాగేశ్వర్‌రావు, ఎస్సైలు కృష్ణ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండలం రేపోని, పెద్దముప్పారం, తూర్పుతండా, ఆగపేట గ్రామాలలో అబ్కారీ మరియూ ప్రత్యేక టీం ఆధ్వర్యంలో శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడి జరిపినట్లు తొర్రూరు అబ్కారీ సీఐ తెలిపారు. దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.



మహిళలను బైండోవర్ చేస్తున్న పోలీసులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మహబూబాబాద్ రూరల్: మొక్కల గార్డెన్‌ను ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి

మహబూబాబాద్ రూరల్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఔషధ మొక్కల గార్డెన్‌ను వెంకటరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా హెచ్‌ఎం కె.గిరిజ, జిల్లా కోఆర్డినేటర్ శంకరయ్య చేతుల మీదుగా పాఠశాలలో కిచెన్ గార్డెన్, వర్మీ కంపోస్ట్ తయారీ ప్రారంభించి, మదర్ ట్రీకి పూజ చేశారు. కార్యక్రమంలో పాఠశాల పర్యావరణం పరిరక్షణ సమితి ఇన్‌చార్జ్ మహంకాళి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, షిభారాణి, సతీష్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు అందజేయగా వాటితో ఏర్పాటైన ఉద్యానవనాన్ని శుక్రవారం ఎంఈఓ శ్రీనివాస్‌తో కలిసి ఎంపీడీఓ వేణుమాధవ్ ప్రారంభించారు.

మరిపెడ: ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం కింద ఔషధ మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీజీఆర్ స్టేట్ కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డి , సీజీఆర్ జిల్లా కోఆర్డినేటర్ శంకరయ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు యాకయ్య, కోటయ్య, ఉపాధ్యాయులు రామ్మోహన్, రాజకుమారి, జనార్దనాచారి, స్వప్న, ప్రకాష్ పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

నెల్లికుదురు: మండలంలోని సొసైటీల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 4కేంద్రాల్లో రైతులకు 35మెట్రిక్ టన్నుల యూరియా అందించినట్లు మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ సింగారపు కుమార్, ఏఈఓ షేక్ యాస్మిన్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ఒక దిశగా ప్రయాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ పాక్కుల సదానంద అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణిస్తూ క్రమశిక్షణతో ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీని అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వెంకన్న, ప్రిన్సిపాల్ గణేష్, అధ్యాపకుల సంఘం నాయకులు నాగిరెడ్డి, పర్వీన బేగం, సాధిక్ అలీ, కళాశాల అధ్యాపకులు చొప్పరి శ్రీనివాస్, రవికిరణ్, రియాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

సంక్షిప్త సమాచారం

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

తొర్రూరు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మ వేడుకల స్థలాన్ని పరిశీలించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కురవి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం బలపాల శివారు లింగ్యాతండా గ్రామంలో భద్రాచలం ఐటీసీ-ఎంఎస్‌కె సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

రీ సర్వే చేయాలి

డోర్నకల్: 365/ఏ నేషనల్ హైవేకు వినియోగిస్తున్న భూములకు సంబంధించి రీసర్వే చేయాలని ముల్కలపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ, హైవే అధికారుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మానియల్, ఆర్‌ఐలు యాసీన్‌పాషా, మౌనిక, నేషనల్ హైవే ఏఈ చైతన్య పాల్గొన్నారు.

డైలీవేజ్ వర్కర్‌గా మారిన వార్డెన్

మహబూబాబాద్ అర్బన్: గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టళ్లలో విధులు నిర్వహిస్తున్న డైలీవేజ్ వర్కర్లు సమ్మె నిర్వహించడంతో జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం హెచ్‌డబ్ల్యూఓ వార్డెన్ పద్మ డైలీవేజ్ వర్కర్‌గా మారిగా మారి విద్యార్థులకు భోజనాలు వడ్డించారు.

కార్యదర్శిపై చర్య తీసుకోవాలి

గార్ల: గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏకపక్షంగా వ్యవహరించిన సీతంపేట గ్రామ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాద్‌బేగం, గట్టు సాయన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సర్వేష్, భద్రాజీ, ఈర్య, కృష్ణ పాల్గొన్నారు.

ఎస్టీ జాబితానుంచి తొలగిస్తే సహించేది లేదు

గార్ల: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగిస్తే సహించేది లేదని బీఎస్పీ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నరేష్, సురేష్, జగదీష్ పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన కిట్ల పంపిణీ

కొత్తగూడ: ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన కిట్లను బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళీ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్: పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీపీఎం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనర్ టి.రాజేశ్వర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ అవార్డు ప్రదానం

తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మరాపు డేవిడ్‌రాజ్‌కు ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అవార్డును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియం (హైదరాబాద్)లో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం డేవిడ్‌రాజ్‌కు ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ అవార్డును అందించారు.

మెమోరియల్ ఉపాధ్యాయ అవార్డు..

కొత్తగూడ: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బానోత్ అనిల్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా మెమోరియల్ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో అవార్డును ప్రదానం చేశారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

తొర్రూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో రెండు బైక్‌లు ఢీక్కొని పలువురికి తీవ్ర గాయాలైనా ఘటన మండలంలోని కంఠాయాపాలెం గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం కంఠాయాపాలెం నుంచి గుర్తూరుకు వెళ్లే రోడ్డుపై ఎదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో పల్లె యాకన్న, మూల మధుసూదన్‌రెడ్డి, కమ్మగాని రాంమూర్తి, ఆమడగాని దిలీప్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108లో తొర్రూరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలని లంబాడీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బయ్యారంలో ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చు చౌహన్, రవినాయక్, శ్రీనునాయక్, కోటేశ్వరరరావు నాయక్ పాల్గొన్నారు.

కోతుల బెడద నివారణే లక్ష్యం



గూడూరు: సామాజిక సేవా దృక్పథంతో గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు కోతుల నుంచి ఉపశమనం కల్గించడమే లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ నాయకుడు వాంకుడోతు కొమ్మాలు అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల కోతుల బెడద ఎక్కువ కావడంతో స్పందించిన కొమ్మాలు సొంత ఖర్చులతో సుమారు వందల కోతులను పట్టించి బోనులో వేశాడు. శుక్రవారం పట్టించిన కోతులను చూపుతూ విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, రసూల్, చంటిస్వామి, ఎలమందల శ్రీనివాస్, రాజేందర్, సునీల్ పాల్గొన్నారు.

వింత గొర్రెపిల్ల జననం



కేసముద్రం: 8కాళ్లు, రెండు మెడ భాగాలతో వింత గొర్రెపిల్ల జన్మించిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తికి చెందిన ఆవుల వెంకన్న అనే వ్యక్తి సాకుతున్న గొర్రె శుక్రవారం వింత గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. తీరా ఆ గొర్రెపిల్లను చూడగా 8 కాళ్లు, రెండు మెడభాగాలు, ఒక తల కలిగి ఉంది. పిండం ఎదిగే దశలో జన్యులోపాల కారణంగా, ఇలా వింత గొర్రెపిల్ల జన్మించినట్లు పశువైద్యాధికారులు చెబుతున్నారు. కాగా జన్మించిన కొద్దిసేపటికే గొర్రెపిల్ల చనిపోయింది.

జోనల్‌స్థాయి క్రీడలకు ఎంపిక



గూడూరు: జోనల్‌స్థాయికి ఎంపికైన క్రీడాకారులతో పీఈటీలు

గూడూరు: మండల కేంద్రంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలురు, బాలికలు జోనల్‌స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఎంఈఓ రవికుమార్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సత్యనారాయణ, సుజాత ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగ పాపయ్య, సెక్రటరీ గుమ్మడి వెంకటేశ్వర్లు, పీఈటీలు వెంకన్న, భిక్షపతి, పుష్పలీల, లక్ష్మీ, ప్రవీణ్, నిర్మల, రజిత పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక

మరిపెడ: ఎస్‌జీఎఫ్ మండలస్థాయిలో క్రీడాకారుల ఎంపిక చేసినట్లు మరిపెడ కాంప్లెక్స్ హెచ్‌ఎం అనంతరావు తెలిపారు. మరిపెడ హైస్కూల్‌లో రెండు రోజులుగా మండలస్థాయిలోని అన్ని పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు విద్యార్థిని, విద్యార్థులతో వివిధ క్రీడలు ఆడించి అందులో ప్రతిభ చాటిన వారిని జోనల్ స్థాయికి ఎంపిక చేసినట్లు అనంతరావు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు బయగాని రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

గడ్డి మందు తాగి వివాహిత మృతి

దంతాలపల్లి: మండలంలోని రెపోని గ్రామానికి చెందిన వీర బోయిన స్వప్న(29) తన భర్త గంగమల్లుకు మధ్య గురువారం గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన స్వప్న గడ్డి మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపాడు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి..

డోర్నకల్: మండలంలోని జోగ్యాతండాకు చెందిన బానోత్ లక్ష్మి(65)కు మతిస్థిమితం సక్రమంగా లేక ఈనెల 16న పొలం వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. మృతురాలి మనవడు బానోత్ నాగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు..

కురవి: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన సతీష్‌కు చెందిన ఎద్దు మేత మేస్తుండగా తన మొక్కజొన్న చేను చుట్టు విద్యుత్ తీగలకు తాకడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందింది.

ఆటో దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: ఆటో దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన యాసరపు శ్రీకాంత్ శుక్రవారం ఆటో పార్క్ చేసి, మార్కెట్‌కు వెళ్లి బయటకు వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. వెంటనే శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో వైఎస్సార్ జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక ఆటో డ్రైవర్ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే ఆవ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా కురవి మండలం తాట్యాతండ గ్రామానికి చెందిన బాదావత్ గాంధీగా గుర్తించారు. మహబూబాబాద్ కూరగాయల మార్కెట్ ఎదురుగా పార్క్ చేసి ఉన్న ఆటోను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. గాంధీపై కేసు నమోదు చేసి ఆటోను స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపించామని సీఐ తెలిపారు.

యూరియా కోసం వెళ్తూ రోడ్డు ప్రమాదం

నెల్లికుదురు: మండల కేంద్రంలో యూరియా కోసం వెళ్తూ ఓ రైతు మోటార్ సైకిల్ మీద నుంచి పడి తీవ్రగాయాల పాలయ్యాడు. ఈసంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లు భరత్ మండల కేంద్రంలోని సొసైటీకి యూరియా బస్తా కోసం మోటార్ సైకిల్‌పై వెళ్తున్నాడు. మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందడగా తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించినట్లు తెలిపారు.

డబ్బులు తీసుకుని యూరియా బస్తాలు ఇవ్వరా?

నర్సింహులపేట: యూరియా బస్తాల కోసం అధికారులు పెట్టిన నోటీసులో పేర్లు వచ్చిన రైతులు క్యూలో నిల్చొని, రైతు వేదిక వద్ద డబ్బులు కట్టి రశీదు తీసుకుని పీఏసీఎస్‌కు రాగానే యూరియా బస్తాలు లేకపోవడంతో ఆగ్రహంతో శుక్రవారం ఆందోళన చేశారు. మండలంలోని బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన రైతులకు లిస్ట్ ప్రకారం కూపన్ తీసుకొని డబ్బులు కట్టిన బస్తాలు మాయం కావడంతో రైతులు అధికారులు పెద్దఎత్తున నిలదీశారు. ఏఓ వినయ్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 36బస్తాలు మాయం చేశారని ఆరోపించారు. డీఎస్పీ గంగ్రాతి మోహన్ విచ్చేసి రైతులతో మాట్లాడారు. మళ్లీ యూరియా బస్తాలు రాగానే ఇస్తామని చెప్పడంతో శాంతించారు.



ఏఓను నిలదీస్తున్న రైతులు